## చిరుధాన్యాలతో అనుబంధ ఆహారం తయారు పై అవగాహన...



మేట్ పల్లి ఏప్రిల్ 11 (వుదయం విలేఖరి) పోషక పక్వాడాలో భాగంగా తేదీ 8 4 2025 నుండి 22 4 2025 వరకు పోషక అభియాన్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు శుక్రవారం పోషక అభియాన్ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలతో అనుబంధ ఆహారం తయారు చేసుకోవడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు గర్భిని శిశువు నుండి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు గల సమయం వెయ్యి రోజులుగా గుర్తించి ఆ సమయమును కీలకమైనదిగా తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ అంగన్వాడీ టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం...

ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలంలోని పైడిమడుగు జోగిన్ పల్లి మాదాపూర్ గ్రామాలలో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేయాలని టాల్పరిన్ లు అందుబాటులో ఉంచాలన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదా నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## శతకలశ కుంబాభిషేకం...



కోరుట్ల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ బస్టాండ్ రోడ్ లో గల శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం 8 గంటల 15 నిమిషాలకు శతకలశ కుంబాభిషేకం భక్తులు మహిళలు బిందెలతో నీళ్ల తీసుకువచ్చి స్వామివారికి అభిషేకం చేశారు అనంతరం యజ్ఞం ఆలయ అర్చకులు వద్దండి శ్రీకాంత్ శ్రీధర్ శ్యాంసుందర్ ల వైదిక నిర్వహణలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య ఆలయ కమిటీ మాజీ సభ్యులు గుంటుక జ్ఞానేశ్వర్ గాండు రాజయ్య అన్నం హరీష్ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## చిరుధాన్యాలతో శారీరక ఆరోగ్యం...

అంగన్వాడి సూపర్ వైజర్ ఏ భారతి



కోరుట్ల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) చిరుధాన్యాలతో శారీరక ఆరోగ్యం సాధ్యమని అంగన్వాడి సూపర్ వైజర్ ఏ భారతి అన్నారు పోషక పక్షంలో భాగంగా శుక్రవారం కోరుట్ల పట్టణంలోని హాజీపూర్ 2 అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలకు చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలపై ఆమె పరిపూర్ణ అవగాహన కల్పించారు స్థానిక ఆహార పదార్థాలు మనకు చౌక ధరలో దొరికే ఆహార పదార్థాలను ఉపయోగించుకోవాలని సీజనల్ పండ్లు కూరగాయలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పుష్పలత ఆశాలు పాల్గొన్నారు

## ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో కార్పొరేటర్

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11(ఎ.ఎం.ఎస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం రావి నారాయణరెడ్డి నగర్ ప్రాంగణ గాలి పోచమ్మ బస్తి లో రెండో రోజున నూతన శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ హోమం ప్రత్యేక పూజలు మరియు ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో శుక్రవారం కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సోదరులు మోహన్ రావు, విశ్వకర్మ అధ్యక్షులు మధు అధ్యక్షులు సింహాద్రి తదితర విశ్వకర్మ సోదరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కుల సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు...



మేట్ పల్లి ఏప్రిల్ 11 (వుదయం విలేఖరి) బడుగు బలహీన వర్గాల పోరాట వీరుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని మెట్పల్లి ముదిరాజ్ కుల సంఘాల ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపాన హైవే పై ఉన్న బడుగు బలహీన వర్గాల పోరాటవీరుడు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు జయంతి వేడుకల్లో భాగంగా ముదిరాజ్ కాన్సిడెంట్ అడ్వైజర్ డాక్టర్ ఆనంద్ బాబు మాట్లాడుతూ ఆయన కులరహిత సమాజం కోసం బడుగు బలహీనవర్గాల వారికి విద్య కోసం పీడిత ప్రజలను ఏకతాటిపై తీసుకువచ్చి చైతన్యం తెచ్చిన నాయకులు ముదిరాజ్ ముద్దుబిడ్డ జ్యోతి రావు పూలే అని కొనియాడారు రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర సెక్రటరీ తోకల రాజేశ్వర్ మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను దేశవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాలకు ఫలాలు అందాయని ఆయన చైతన్యవే పేదవారికి ఈరోజు విద్యావకాశాలు వచ్చాయన్నారు ముదిరాజ్ సంఘం నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసే జయంతి వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కాన్సిడెంట్ అడ్వైజర్ డాక్టర్ ఆనంద్ బాబు రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర సెక్రటరీ తోపల రాజేశ్వర్ ఉమ్మడి జిల్లా న్యాయవిభగ అధ్యక్షులు వెలుగుల రాంబాబు మాజీ కౌన్సిలర్ యామరాజయ్య జక్కం బాబు తోకల సత్యనారాయణ మారంపల్లి శ్రీనివాస్ పెద్ద గుండు పోచయ్య మారంపల్లి సాయన్న చేగొండ శ్రీనివాస్ జయరాజు కృష్ణంరాజు ముదిరాజ్ పట్టణ కుల సంఘ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు...

మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించిన భోగ శ్రావణి



జగిత్యాల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి అనంతరం డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ మహారాష్ట్రలో మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన జ్యోతిబాపూలే వర్ణ వ్యవస్థతో కునారిల్లుతున్న సమాజానికి సంస్కారం నేర్పారని కొనియాడారు అణగారిన వర్గాల ఎదుగుదలకు విద్య సరైన ఆయుధమని భావించి పాఠశాలలు నెలకొల్పారని స్త్రీ విద్యను ప్రోత్సహించారని బాల్య వివాహాలను వ్యతిరేకించి వితంతు పునర్వివాహానికి నాంది పలికారని వివరించారు అన్ని వర్గాల వారికి విద్య ఉపాధి రాజకీయాల్లో సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి చేశారని తెలిపారు బడుగుల అభ్యున్నతికి కృషి చేసిన జాతీయ నాయకులు సంఘ సంస్కర్తల జయంతి కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా వారి ఆశయాలను భావితరాలకు అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్ మండల ప్రధాన కార్యదర్శి తీపి రెడ్డి రాజశేఖర్ రెడ్డి పేస్ చైర్మన్ ముత్యంరెడ్డి ఉపాధ్యక్షులు కోల శంకర్ సాయి రాజు నరేందర్ రాజు వట్టిమల శీను బంటి కంటే భూమేష్ ఎనుగంటి నాగరాజు ఇద్ధం గంగారెడ్డి ఆర్మూరు నరేందర్ గ్రామ నాయకులు మండల పదాధికారులు తదితరులు పాల్గొన్నారు

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్...

కల్లూర్ సర్వరాజ్ పూర్ మాదాపూర్ గ్రామాల్లో పాదయాత్ర...
రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం...
మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం
కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి



కోరుట్ల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు ఇట్టి పాదయాత్ర కోరుట్ల మండలం కల్లూరు సర్వరాజ్ పూర్ మాదాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలతో కలిసి నిర్వహించారు ఈ సందర్భంగా కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మహాత్మా గాంధీ వారసత్వాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమాన పరచడం అంటే యావత్ మన దేశాన్ని అవమానపరిచినట్లేనన్నారు భారతీయ జనతా పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ రాజకీయమన కోసం విద్వేషాలను రెచ్చగొడుతుంది అన్నారు మండల స్థాయి బూత్ స్థాయి పార్టీ నాయకులు కార్యకర్తలు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన ఇంటింటా తిరుగుతూ వివరించాలని కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల అభ్యున్నతి సంక్షేమం కోసం పాటుపడే ప్రభుత్వమని తెలియజేయాలన్నారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500 రూపాయలకే సిలిండర్ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ కిసాన్ సెల్ అధ్యక్షులు బొల్లె నర్ సయ్య ఎస్సీ సెల్ అధ్యక్షులు మంథని గంగా నర్సయ్య జనరల్ సెక్రటరీ రసూల్ మాజీ ఎంపీటీసీ రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ మహేష్ అశోక్ మహేష్ గ్రామ శాఖ అధ్యక్షులు తోట నర్సయ్య మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట గంగాధర్ మాజీ సర్పంచ్ మల్లన్న తిరుపతిరెడ్డి మాదాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం మల్లారెడ్డి ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి ఎంపిటిసి పడాల లచ్చన్న మారంపల్లి భూమయ్య రాజేష్ శంకర్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు...

జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు



కోరుట్ల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో శుక్రవారం మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కోరుట్ల మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నేతలు ఈసందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ సామాజిక సంస్కర్తల దార్శనికుడు సామాజిక న్యాయ పితామహుడు బలహీన వర్గాల చైతన్య స్ఫూర్తి దాత మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక సమానత్వం మహిళా సాధికారత విద్యను పెంపొందించడం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారన్నారు 19వ శతాబ్దంలో జ్యోతిభాపూలే ప్రారంభించిన అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం అనే మహోన్నత ఆశయాన్ని 20వ శతాబ్దంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సైతం స్ఫూర్తిగా తీసుకొని కొనసాగించారు చట్టపరంగా ఎలాంటి వివక్షత తారతమ్యాలు లేకుండా ప్రజలందరికీ సామాజిక న్యాయం హక్కులు దక్కాలని పూలే జీవితాంతం పరితపించారని సంఘసంస్కర్త సామాజిక తత్వవేత్త ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను కోరుట్ల పట్టణ జువ్వాడి భవన్ లో నిర్వహించడం జరిగిందన్నారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీన జన బాంధవుడు అని మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి సమసమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిల్చాడన్నారు సమాజంలో కులపరమైన వివక్షను అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోషణ మహాత్ముడు అని కొనియాడారు ఆయన ఆలోచనలను ఆశలను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మ్యాకల నర్సయ్య ఎంబేరి సత్యనారాయణ జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సోగ్రాభి ఏ ఆర్ అక్బర్ దశరథం చిట్యాల లక్ష్మీనారాయణ నేమూరి భూమయ్య ముల్క ప్రసాద్ సదుల వెంకటస్వామి అల్లం రాజమౌళి శేఖర్ యూట్యూబర్ రాజు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సెలవు దినాలైనప్పటికీ దరఖాస్తుల స్వీకరణ

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి) సెలవు దినాలైనప్పటికీ ప్రజాపాలన రాజీవ్ యువ వికాసం దరఖాస్తు ఫారాలను స్వీకరిస్తామని మహాదేవపూర్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు శనివారం ఆదివారం సోమవారం సెలవు దినాలైనాప్పటికీ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాజీవ్ యువ వికాసం దరఖాస్తు ఫారాలను స్వీకరిస్తామని తెలిపారు మీసేవ లో దరఖాస్తు చేసుకున్న ఎస్సీ , ఎస్టి , బీసీ, మైనారిటీ తదితర అభ్యర్థులు ఆన్లైన్ దరఖాస్తును మరియు సంబంధిత ధ్రువపత్రాలను మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన రాజీవ్ యువ వికాసం కౌంటర్ వెంటనే సమర్పించగలరని అన్నారు నేరుగా కూడా దరఖాస్తు చేసుకొనే అవకాశం కలదని తెలిపారు ఈనెల 14వ తేదీ వరకు రాజీవ్ యువ వికాసం పథకంలో దరఖాస్తు చేసుకోవటకు అవకాశం ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో ఏసీబీ అధికారులు దాడులు



జగిత్యాల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం ఏసీబీ దాడులు నిర్వహించారు ట్రెజరీ ఆఫీసులో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ రఘు 7 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు ఒక వ్యక్తికి సాంక్షన్ చేసిన డబ్బులకు ప్రతిఫలంగా లంచం ఇవ్వాలని డిమాండ్ చేసిన సీనియర్ అసిస్టెంట్ రఘు నిత్యం వేధింపులకు గురి చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు

## హనుమాన్ దీక్ష స్వాములకు అరటిపండ్లు మంచినీళ్లు మజ్జిగ అందజేత...

ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో...




కోరుట్ల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి పాదయాత్రగా వెళ్తున్న హనుమాన్ దీక్ష స్వాములకు భక్తులకు పాలు పండ్లు మంచినీళ్లు మజ్జిగ ప్యాకెట్ల బ్యాగ్ లైట్స్ సాక్షులు కాళ్ల నొప్పుల నుండి ఉపశయనానికి ఆయుర్వేదిక తైలాన్ని కూడా అందజేశారు ఈ సందర్భంగా యువజన సంఘం నేతలు మాట్లాడుతూ ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలలో తాము ఎల్లప్పుడూ ముందు ఉండి తమ యొక్క సామాజిక బాధ్యతను నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు అల్లాడి దినేష్ కార్యవర్గ సభ్యులు కోరుట్ల మార్కెట్ డైరెక్టర్ కమిటీ అల్లాడి శ్రీనివాస్ రాజకీయ కన్వీనర్ నేతి శ్రీనివాస్ చెట్మెల్లి రంజిత్ గుప్తా రావికంటి పవన్ పల్లెర్ల రమేష్ మంచాల మహేష్ ఎల్లంకి పొద్దుటూరి జలంధర్ పట్టణ ప్రముఖులు యువకులు మహిళలు హనుమాన్ దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు

## హనుమాన్ జయంతి పండుగ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు సెలవు ఇవ్వాలి...

మండల విద్యాధికారికి వినతి పత్రం సమర్పించిన విశ్వహిందూ పరిషత్ నేతలు



మేట్ పల్లి ఏప్రిల్ 11 (వుదయం విలేఖరి) విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల విద్యాధికారికి శనివారం హనుమాన్ జయంతి పండుగ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు సెలవు ఇవ్వాలని అలాగే రెండో శనివారం ఉన్నది కనుక విద్యార్థులకు హనుమాన్ జయంతి పండుగ సంతోషంగా జరుపుకునేలా సెలవు ఇవ్వాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం విహెచ్పి జిల్లా ఉపాధ్యక్షులు ప్రోహర్ తుకారాం నగర అధ్యక్షులు హరిజన సత్యనారాయణ మాట్లాడుతూ హనుమాన్ జయంతి హిందువుల పెద్ద పండుగ ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థులు హనుమాన్ జయంతి పండుగను సుఖసంతోషాలతో జరుపుకుంటారని రెండో శనివారం ఉన్నందున ప్రభుత్వ సెలవు ప్రకటించకపోవడం బాధాకరమని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి శనివారం రోజున ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించాలని కోరుతూ వినతి పాత్రాన్ని అందజేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు పోహర్ తుకారాం ప్రఖండ కార్యదర్శి మర్రి భాస్కర్ పట్టణ అధ్యక్షులు అరిగిన సత్యనారాయణ పట్టణ కార్యదర్శి వేములవాడ రాజశేఖర్ ముక్క నరేష్ తదితరులు పాల్గొన్నారు

## గజల్ రాందాస్ ఇల్లెందుల మానస లను సన్మానించిన ఇల్లెందుల శ్రీనివాస్




మేట్ పల్లి ఏప్రిల్ 11 (వుదయం విలేఖరి) మెట్పల్లి జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధారంగా కళాశాల లెక్చరర్ గజల్ రామ్ దాస్ ఇటీవల మెట్పల్లి బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా బార్ మహిళా ప్రతినిధిగా నియమితులైన ఆకుల మానస లని జ్ఞానోదయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ కళాశాల ఆవరణలో సన్మానించారు ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ ప్రిన్సిపాల్ కెవి సంతోష్ వైస్ ప్రిన్సిపాల్ రాజు అధ్యాపక బృందం పాల్గొన్నారు

## ఆర్ఎస్వీ పోస్టర్ ఆవిష్కరణ

వేములవాడ, ఏప్రిల్10(వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో మద్యానికి మంత్రి వున్నాడు కానీ విద్యకు మంత్రి లేడనీ బీఆర్ఎస్వీ వేములవాడ నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ ఆరోపించారు. శుక్రవారం పట్టణంలో మాట్లాడుతూ వేములవాడలో విద్యార్థులతో కలిసి బీఆర్ఎస్వీ పోస్టర్ ని ఆవిష్కరించినట్లు తెలిపారు. విద్యార్థుల పక్షాన నిరుద్యోగుల పక్షాన ఎల్లపుడు నిలిచేది బీఆర్ఎస్వీ అని రాష్ట్రంలో పెండింగ్ లో వున్న ఫీజ్ రియాంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు.

# వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

## నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన ముస్లింలు...



మేట్ పల్లి ఏప్రిల్ 11 (వుదయం విలేఖరి) వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ మెట్పల్లి పట్టణ బర్కత్ పూర యూత్ ఆధ్వర్యంలో మదీనా మసీదులో జుమ్మా నమాజ్ తర్వాత నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసిన ముస్లింలు వక్ఫ్ సవరణ బిల్లు ద్వారా మత స్వేచ్ఛ సమానత్వానికి హామీ ఇచ్చే రాజ్యాంగంలోని 14 25 ఆర్టికల్స్ లను నేరుగా ఉల్లంఘించడం అవుతుందని దీని ద్వారా ముస్లింల మతపరమైన స్వేచ్ఛలో జోక్యం చేసుకోవడం ముస్లింల రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడం అవుతుందన్నారు ఈ బిల్లు ద్వారా మసీదులు ఈద్గాలు, స్మశాన వాటికలు ఆశూర్ ఖానాలు వంటి మతపరమైన ప్రదేశాలతో సహా వక్ఫ్ ఆస్తులకు తీవ్ర ముప్పు ఏర్పడుతుందని ఇది వక్ఫ్ బోర్డుల అధికారాన్ని నిర్వేదం చేస్తుందని ఆరోపించారు ఈ కార్యక్రమం లో ముస్లిం మత పెద్దలు ముఫ్తి అబూబకార్ ఎండి ఖదీర్ ఎండి రయిస్ తమీజ్ బర్కత్పురా యూత్ అధ్యక్షులు ఖాజా అజీమ్ ఉపాధ్యక్షులు సమీర్ సోహెల్ అశ్వక్ సమీర్ ముజ్జు సలీం ఆసిఫ్ సుమేర్ ఫయాజ్ రఫీ తదితరులు పాల్గొన్నారు

# జ్యోతిభా పూలే ఆశయ సాధనకు యువత ఉద్యమించాలి...

## బిసి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ



కోరుట్ల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) సంఘ సంస్కర్త సామాజిక తత్వవేత్త మహత్మ జ్యోతిభా పూలే ఆశయాల సాధనకు నేటి యువత ఉద్యమించాలని బిసి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ అన్నారు స్థానిక పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ అండ్ పిజీ కళాశాలలో మహాత్మ జ్యోతిబాపూలే జయతి ఉత్సవాలను నిర్వహించారు ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిభా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు అనంతరం షికారి గోపికృష్ణ మాట్లాడుతూ విద్యా వికాసం వర్థిల్లాలని సాంఘీక దురాచారాలకు వ్యతిరేకంగా సమ సమాజ స్థాపన కోసం తన జీవిత కాలం ఎనలేని కృషి చేసిన మహానీయులు మహాత్మ జ్యోతిభా పూలే అని కొనియాడారు ఆడ పిల్లల విద్యాభ్యాసం కోసం వారి సతీమణి సావిత్రి భాయి పూలే ను ఈ దేశానికి మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా అందించిన మహోన్నత మూర్తి పూలే అని గుర్తు చేశారు పట్టణంలో జ్యోతిభా పూలే సావిత్రి భాయ్ పూలే పుణ్య దంపతుల విగ్రహ ఏర్పాటుకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ రామకృష్ణ డిగ్రీ అండ్ పిజీ సంయుక్త కళాశాలల ప్రిన్సిపాల్ బిజ్జారపు ప్రవీణ్ కుమార్ రాజు రాజ్ కుమార్ నవీన్ సాయిరాం నాగభూషణ్ నరేందర్ మహేష్ శ్రీనివాస్ గణేష్ గంగాలక్ష్మి భార్గవి ఆసిమా రాజమణి సుప్రియ తదితరులు పాల్గొన్నారు

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు 5వేల రూపాయల జరిమానా...

జగిత్యాల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆరపేటకు చెందిన షేక్ అహ్మద్ మేస్త్రీ పనిచేస్తూ జీవన్ సాగిస్తున్నాడు తేదీ 18 2 20023 శివరాత్రి పండుగను పురస్కరించుకొని పనిలోకి వెళుతుండగా అతని స్నేహితులతో కలిసి ఇంటి దగ్గర మద్యం సేవిస్తుండగా అతనితో చెట్పల్లి సురేష్ అనునతను సిమ్ కార్డ్ విషయంలో గొడవ పెట్టుకుని మాటా మాట పెరిగి సురేష్ తన జేబులో ఉన్న నేయిల్ కట్టర్ తీసి షేక్ అమాద్ కడుపులో పొడవుగా తీవ్ర రక్తస్రావం అయినది ఇది గమనించిన అతని బావమరిది షేక్ అహ్మద్ ను మెట్పల్లి హాస్పిటల్ కి తరలించగా మెరుగైన చికిత్స నిమిత్తం జగిత్యాల ఆసుపత్రికి తరలించారు అక్కడ నుండి నిజామాబాద్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరణించారు మృతుడి బావమరిది ఫిర్యాదు మేరకు మెట్పల్లి పోలీస్ స్టేషన్లో అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్ కేసు నమోదు చేయగా సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ దర్యాప్తు చేసి నిందితుడు చెప్పలి సురేష్ (36) రాయికల్ మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తిని కోర్టులో హాజరుపరిచారు కేసును విచారించిన జిల్లా అండ్ సెషన్ జడ్జి నీలిమ నిందితుడికి జీవిత ఖైదీతో పాటు 5 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా మల్లికార్జున్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ గా లక్ష్మీనారాయణ ఎస్ఐ శ్యామరాజ్ సి ఎం ఎస్ ఐ శ్రీకాంత్ కోర్టు కానిస్టేబుల్ రంజిత్ సిఎంఎస్ లిజనింగ్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ నిందితుడికి శిక్ష పడడంలో కోర్టుకు సాక్షాదారులు అందించడంలో ప్రముఖ పాత్ర వహించారు పై కేసులో నిందితునికి శిక్ష పడడంలో కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్ స్యూటర్ పోలీస్ అధికారులను జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అభినందించారు

# ఎంపీ లాడ్స్ విధుల మంజూరు...

**ఎంపీ నిధులతో బోరు బావుల పనులు ప్రారంభం...**
**భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి**
**భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపల్లి గోపాల్ రెడ్డి**



కోరుట్ల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఎంపీ లాడ్స్ నిధుల నుండి మండలానికి వచ్చిన నిధులతో బోర్ బావులను శుక్రవారం రెండు గ్రామాల్లో కథలాపూర్ మండలంలోని సిరికొండ కథలాపూర్ మండల కేంద్రంలో కొబ్బరికాయ కొట్టి బోరు పని ప్రారంభించిన భారతీయ జనతా పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసా న్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరరావు బద్రి సత్యం జిల్లా కౌన్సిల్ మెంబర్ కథలాపూర్ మహేష్ కాసోజి ప్రతాప్ గాంధారి శ్రీనివాస్ తెడ్డు మహేష్ సునీల్ జీవన్ రెడ్డి ప్రసాద్ భూమేష్ శ్రీనివాస్ ప్రమోద్ శ్రీకర్ రాజేష్ రాజారెడ్డి గంగ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# పార్టీ క్రియాశీలక సభ్యుల సమావేశం...



కోరుట్ల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ అధ్యక్షతన స్థానిక పద్మశాలి సంఘ భవనంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలల్లో భాగంగా పార్టీ క్రియాశీల సభ్యుల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్దం గంగాధర్ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకల అసెంబ్లీ కన్వీనర్ పీసు రాజేందర్ లు విచ్చేసి మాట్లాడుతూ పట్టణంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయాలని అలాగే పలు వార్డులలో సమస్యలను గురించి పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లాలని రాబోయే రోజుల్లో మన గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇందూరి తిరుమల వాసు కస్తూరి లక్ష్మీనారాయణ చిరుమళ్ళ ధనుంజయ్ జక్కుల జగదీశ్వర్ ఇందూరి సత్యం పట్టణ ప్రధాన కార్యదర్శిలు చిట్యాల నవీన్ కుమార్ చెట్లపల్లి సాగర్ మాజీ కౌన్సిలర్ మాడవెల్లి నరేష్ మాసం ప్రసాద్ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్ ఓల్లోజి నగేష్ పోతుగంటి శ్రీనివాస్ భారతీయ జనతా యువమోర్చా కోరుట్ల పట్టణ అధ్యక్షులు కళాల సాయిచంద్ ఎల్లాల నారాయణరెడ్డి బెక్కం అశోక్ సాగిడే మహేష్ సోరుపాక రమేష్ నెమూరు విజయ్ గిన్నెల శ్రీకాంత్ కైరం కొండ రాజగంగాధర్ చెట్లపల్లి ఓం ప్రకాష్ గిన్నెల అశోక్ తోట దుర్గాప్రసాద్ ముల్క మణిరాజ్ నల్ల రాజ్ కుమార్ గోడికే మధు మర్రిపల్లి నవీన్ చింతకింది గోపాల్ ఉప్పులూరి రాఘవులు రాధారపు సత్యనారాయణ తాహిర్ బాయ్ తులసి కృష్ణ రమణ బిజెపి సీనియర్ నాయకులు పార్టీ క్రియాశీలక సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బీసీ సంఘాల ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు....

**జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ ఎల్ రమణ మాజీ మంత్రి టి జీవన్ రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి**



జగిత్యాల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) మన సమాజానికి పునాదిరాయిగా నిలిచిన అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహాత్మా జ్యోతిభాపూలే కు భారత రత్న ఇవ్వాలని ఎమ్మెల్సీ ఎల్ రమణ మాజీ మంత్రి టి జీవన్ రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత లు కేంద్ర ప్రభుత్వం ను కోరారు శుక్రవారం జిల్లా బీసీ సంఘాల ఆధ్వర్యంలో పూలే పార్కు లో మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలు నిర్వహించారు ఈకార్యక్రమంలో జ్యోతీభాపూలే సావిత్రీ భాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈసందర్భంగా ఎల్ రమణ టి జీవన్ రెడ్డి దావ వసంత లు మాట్లాడుతూ పూలే మరణించి 130 ఏళ్ళు దాటినా ఆయన ఆలోచనలకు అనుగుణంగా అన్ని వర్గాల వారిలో సమానత్వం అనేది ఒక కుటుంబ విలువగా మార్చేందుకు బీసీ సంఘాలు కృషి చేయాలన్నారు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే ప్రగతి భవన్ కు మహాత్మా జ్యోతిరావు పూలే పేరు పెట్టి ప్రజాభవన్ గా మార్చారన్నారు మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త పథకాలు ప్రవేశపెట్టిందని ఆరు గ్యారెంటీ ల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్ పథకాలు ఆమలు చేయడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం శాసనసభ లో వెనుకబడిన కులాలకి 42 శాతం రిజర్వేషన్లు ఆమోదించిన విధంగా అమల్లోకి తీసుకు రావాలన్నారు.పూలే జయంతి రోజున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని కేంద్ర స్థాయిలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు పూలే దంపతుల విగ్రహాలను తన స్వంత ఖర్చులతో ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ కు బీసీ సంఘాల తరపున కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ స్పందన టీబీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ నారాయణ రాష్ట్ర నేత మానాల కిషన్ బీసీ సంఘ జిల్లా అధ్యక్షులు బ్రహ్మాండబేరి నరేష్ బీసీ సంఘాల మహిళా జిల్లా అధ్యక్షురాళ్లు కస్తూరి శ్రీమంజరి గంగం జలజ సింగం పద్మ బైరి రాధ ములస్తం శివ ప్రసాద్ జాజాల రమేష్ పి హన్మంత్ రెడ్డి కొక్కు గంగాధర్ ముఖేష్ ఖన్నా చింతల గంగాధర్ తిరుపురం రాం చందర్ పెండెం చిన్న గంగాధర్ సంజయ్ సామ్రాట్ రాపర్తి రవి పూసాల ఆశోక్ రావు వెల్మల ప్రకాష్ రావు పుప్పాల నర్సింగ రావు దుమాల రాజ్ కుమార్ జిల్లా డివిజన్ వివిధ మండలాల బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మ జ్యోతిబా పూలే ....

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**
**సామాజిక అసమానతనలు తొలగించడమే పూలే ఆశయం...**
**జ్యోతిభా పూలె స్పూర్తితో మెరుగైన విద్య అందించేందుకు పటిష్ట చర్యలు...**
**ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలి...**
**కుల వివక్ష నిర్మూలనతో నవ సమాజ నిర్మాణం సాధ్యం...**
**మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**




జగిత్యాల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) చదువు తోనే జీవితంలో మార్పు సాధ్యమని విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అదనపు కలెక్టర్ బిఎస్ లత కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ లతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ గతంలో వర్ణ వ్యవస్థ కుల వ్యవస్థ కారణంగా దళితులు బడుగు బలహీన వర్గాల పట్ల తీవ్ర వివక్షతకు గురయ్యే వారని అన్నారు 1827 లో మహిళలను సమానంగా చూడటం అనే ఆలోచన కూడా చాలా కష్టమని అటువంటి పరిస్థితుల్లో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు పూలే అని కలెక్టర్ అన్నారు సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతి బాపూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని ఆ స్పూర్తి మనమంతా తీసుకోవాలని సామాజిక అసమానతలు దూరమయ్యేందుకు మన వంతు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పని చేశారని స్త్రీలు విద్యా వంతులు కావాలని ఆకాంక్షించారని తెలిపారు

అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు మంచి విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల ఏర్పాటు బీసీ స్టడీ సర్కిల్ ఎస్సి స్టడీ సర్కిల్ ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఉచిత శిక్షణ అందించడం వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు మహనీయుల జయంతి ఉత్సవాలలో వచ్చిన వక్తలు అడిగిన వివిధ అంశాలను అధికారులు సంపూర్ణంగా వివరించాలని మహనీయుల ఆశయాల సాధన కోసం సమాజంలోని వివిధ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను చివరి అర్హుల వరకు అందే విధంగా ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు అనంతరం ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ ఒక రాత్రిలో అనూహ్యమైన మార్పులు రానప్పటికి ప్రభుత్వ విద్యా వ్యవస్థలో నిదానంగా స్పష్టమైన మార్పు కనిపిస్తుందని మెరుగైన విద్యాబోధన అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జి సునీత కలెక్టరెట్ ఏఓ బీసీ సంక్షేమ సంఘం నాయకులు హరి అశోక్ కుమార్ మానల కిషన్ వివిధ ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు ఉద్యోగులు అన్ని వర్గాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కొండగట్టులో మూడు రోజులు జరుగుతున్న శ్రీ ఆంజనేయ స్వామి వారి చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలన...

## జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్



జగిత్యాల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) కొండగట్టు లో జరుగుతున్న శ్రీ ఆంజనేయ స్వామి వారి చిన్న హనుమన్ జయంతి ఏర్పాట్లను పరిశీలించారు అనంతరం ఆలయ అధికారులతో ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు మాల విరమణ కోసం అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ లను భక్తులు ఓఆర్ఎన్ ప్యాకెట్లు ఇవ్వాలని తెలిపారు స్నానమాచారించే కోనేరుని పరిశీలించారు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా అలాగే మంచినీరు అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్ డీఎస్పి రఘుచందర్ కొండగట్టు ఆలయ అధికారులు జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్ వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సమాజం కోసం పరితపించిన మహనీయుడు జ్యోతిబాపూలే



లక్షెట్టిపేట, ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): బీసీల ముద్దుబిడ్డ, సమసమాజం కోసం నిరంతరం పరితపించిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే అని, అయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఇటిక్యాలలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి భీమ్ దీక్ష దారుడు ఆకెనపల్లి శిల్పతి స్వామి పూల మాలలు వేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... చదువు కొంతమందికే కాదు బహుజనులకు కూడా అందించాలని పోరాటం చేశారన్నారు. బాల్యవివాహాలను రూపుమాపడానికి కృషి చేశాడాని, వితంతు వివాహాలను జరిపించి, మూఢనమ్మకాలపై నిరంతరం పోరాడిన మహనీయుడని, అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బియ్యాల తిరుపతి, బుద్దె తిరుపతి, దుంపటి కుమారస్వామి, మల్యాల శివ, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు మాలెం చిన్నన్న, లింగంపల్లి వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు భైరం లింగన్న, సీనియర్ నాయకులు తొగరు కాంతయ్య, గోల్కొండ సత్తయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, పట్టణ ఉపాధ్యక్షులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి

## సీఐ అల్లం నరేందర్



లక్షెట్టి పేట, ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): వేసవి సెలవుల్లో తమ పిల్లలు గోదావరి, బావులు, చెరువుల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... ప్రస్తుతం పాఠశాలలకు సెలవులు సమీపిస్తుండడంతో పిల్లలు గోదావరి, వ్యవసాయ బావుల్లో స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు చూసుకోవాలన్నారు. పిల్లలు, ఎండల్లో తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.

# వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయండి

**గ్రామ గ్రామాన గులాబీ జెండా రెపరెపలాడాలి**
**నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం**
**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**







ధర్మపురి ఏప్రిల్ 11(వుదయం విలేకరి):
వరంగల్ లో నిర్వహించే బీఆర్ ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని,గ్రామ గ్రామాన గులాబీ జెండా రెపరేపలాడలని,నియోజకవర్గ స్థాయిలో పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఎస్ హెచ్ గార్డెన్ లో నియోజక వర్గ స్థాయి బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని ప్రస్తుతం 25 వ సంవత్సరం లో విజయవంతంగా అడుగు పెడుతున్న సందర్భంగా అధినేత కేసీఆర్ పిలుపు మేరకు ఎప్రిల్ 27 న నిర్వహించబోయే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 27 గులాబీ పార్టీ పండుగ రోజని, ఆ రోజు గ్రామ గ్రామాన గులాబీ జెండాలు రెపరెపలాడాలని అన్నారు. ఈ ఎన్నికల్లో కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ మళ్లీ గెలవడం ఖాయం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అంశాల్లో విఫలమవుతోంది. హామీల అమలు దగ్గర నుంచి, పాలనా పరమైన నిర్ణయాల వరకు అభాసుపాలవుతోందని విమర్శిం చారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల పై అక్రమ కేసులు పెట్టి వేధింపుల కు గురి చేస్తే సహించేది లేదని, కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్ రావు, మాజీ జెడ్పీ చైర్మన్ దావ. వసంత సురేష్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, వివిధ మండలాల పార్టీ బాధ్యులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం అందించాలి



(గద్వాల ఏప్రిల్ 11 వుదయం ప్రతినిధి )పిల్లల శారీరక మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించాలని అంగన్ వాడీ టీచర్లు ఎం. ఇందిరమ్మ, కృష్ణవేణి, గాయిత్రి అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ధరూర్ మండలం ఉప్పేర్ గ్రామంలో గల అంగన్‌వాడీ 1, 2, 3 కేంద్రాల్లో శుక్రవారం పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్రీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్న ప్రసనం చేశారు. తల్లులకు పిల్లల పోషణ, గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతి గర్భిణీ స్త్రీ అంగన్వాడి కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని గర్భిణులకు సూచించారు. గర్భవతులకు ఆకుకూరలు కూరగాయలు తింటే రక్తహీనతనం నివారించవచ్చున్నారు. ఈ సందర్భంగా పోషణ మాసం ప్రాముఖ్యతపై వివరించారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన, మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు హనుమంతు రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



బెల్లంపల్లి, ఎప్రిల్11 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు భాగంగా తాండూరు మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు బస్తి బాట చేపట్టారు తాండూరు మండలంలోని ఐబి హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో స్వచ్ఛభారత్ చేపట్టడం జరిగింది దీనిలో భాగంగా జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి & ఎఫ్ సి ఐ బోర్డు సభ్యులు, గావ్ చలో బస్తీ చలో మండల కన్వీనర్ నాగభూషణం, సీనియర్ నాయకులు యంగర్ తుకారం, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి రాజీవ గాంధీ నగర్ లో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఎన్ఎంసి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం బహుజనులకు స్ఫూర్తిదాయకం స్త్రీల కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ఏర్పాటు, వితంతు పునర్వివాహాలు, సమాజంలోని కుల జాడ్యాన్ని రూపుమాపేందుకు 'సత్యశోధన సమాజ్' స్థాపన బ్రాహ్మణ వాదం నశించాలి బహుజన వాదం వర్ధిల్లాలి అనేవి పూలే కృషికి ప్రతీకలు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సుజాత, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధ్యక్షులు ప్రవీణ్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు చెన్న కేశవ, సూరి, అరవింద్, వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ రాజేందర్ ను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల



ధర్మపురి,ఏప్రిల్ 11(వుదయం విలేకరి):
సీనియర్ జర్నలిస్టు నమస్తే తెలంగాణ దిన పత్రిక ధర్మపురి నియోజక వర్గ ఇంచార్జ్ చిలుముల రాజేందర్ తల్లి లక్ష్మీ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం రాజేందర్ స్వగ్రామమైన రామడుగు మండలం రుద్రారం గ్రామంలో వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ లు పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరి వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర రావు,పెగడపల్లి సింగిల్ విండో చైర్మన్ ఓరుగంటి రమణారావు, రామడుగు మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి, నాయకులు గుర్రం రాజశేఖర్ , తన్నీరు బాబు, ఏదుల్ల పరమేష్ ,నర్సయ్య, నరేష్ ఉన్నారు.

# మహాత్మా జ్యోతి రావు పులే బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి

**- ఎమ్మెల్యే నాయిని**
**- దళిత బహుజన విద్యార్థి సంఘాలు కాకతీయ యూనివర్సిటీ ఆధ్వర్యలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాల్లో నాయిని..**



హనుమకొండ, ఏప్రిల్ 11(వుదయం జిల్లా ప్రతినిధి) : హన్మకొండ కాకతీయ యూనివర్సిటీ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ సెమినార్ హాల్ లో దళిత విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతి రావు పులే మరియు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ
బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతి రావు పూలే. మహాత్మా జ్యోతి రావు పూలే ఆశయాలను సమాజములోని ప్రతి ఒక్కరు కొనసాగించాలని అన్నారు.
మహాత్మా జ్యోతి రావు పూలే సామాజిక ఉద్యమకారుడని, గొప్ప సంఘ సంస్కర్త అని, వెనుకబడిన, అట్టడుగు వర్గాల ప్రజల్లో వెలుగు నింపిన సామాజిక తత్వవేత్త అని అన్నారు.
విద్యతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమని, అయన చూపిన బాటలోనే అందరు నడవాలని, కుల మతాల వ్యతిరేకంగా సమానత్వం కోసం పోరాడిన మాత్ముని కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ శ్రీనివాస్ అలువాల కార్తీక్, గాండ్ల స్రవంతి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్క్ స్థలాన్ని రక్షించి మౌలిక వసతులు కల్పించాలి...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ 4వ డివిజన్ డాక్టర్స్ కాలనీ, నందనవనం కాలనీ పార్కు స్థలాన్ని రక్షించి పార్క్ లో మౌలిక వసతులు కల్పించాలని, బోర్వెల్ ఏర్పాటు చేయాలని, 300 గజాల వర్షపు నీరు ఇంకుడు గుంతను కబ్జా నుండి కాపాడలని, అభివృద్ధి చేయాలని కాలనీ వాసులతో కలిసి మున్సిపల్ కమిషనర్ కు 4వ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ రాములు, బిజెపి నాయకులు ఆకుల సతీష్ తదితరులు ఫిర్యాదు చేసారు.
అందుకు కమీషనర్ సానుకూలంగా స్పందించి మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో స్వాతి రావు, ఈశ్వర్ రెడ్డి, బేతపూడి శ్రీనివాస్, ముకేశ్, చందా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దీవెనలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

ఎర్నేని వెంకటరత్నం బాబు




కోదాడ టౌన్ ఏప్రిల్ 11(వుదయం)
శబరిమల కొండల్లో కొలువైయున్న పరిహరసుతుడు అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు .కోదాడ పట్టణ అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సహకారంతో శ్రీ మణికంఠ భక్త బృందం సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ పట్టణ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ అన్నదానాలు పుణ్య కార్యాలని అయ్యప్ప స్వామి దీవెనలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ మున్సిపాలిటీ మాజీ వార్డు కౌన్సిలర్ బత్తిని హనుమంతరావు, దేవాలయ కార్యదర్శి చల్లా రామ్మూర్తి, ఉపాధ్యక్షులు బొలిశెట్టి కృష్ణయ్య, సహాయ కార్యదర్శి సురభి నరసయ్య, మణికంఠ భక్త బృంద సభ్యులు రావెళ్ళ కృష్ణారావు చౌదరి, దోమల శివప్రసాద్, ఎదులాపురం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంబెడ్కర్ విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని వినతి



బెల్లంపల్లి, ఎప్రిల్11 (వుదయం ప్రతినిధి) తాండూర్ మండలంలోని ఐబి చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు భారత్ కుమార్ ఆద్వర్యంలో తహశీల్దార్ ఇమ్రాన్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ హైవే రోడ్డు విస్తరణ లో భాగంగా అంబెడ్కర్ విగ్రహాన్ని తొలగించి ఇప్పటికీ నాలుగు సంవత్సరాలు కావస్తున్న విగ్రహ ప్రతిష్టాపన స్థల సేకరణ కోసం భూమి చూపించక అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. డాక్టర్ రాజ్యాంగ సృష్టికర్త ఇలాంటివారికి న్యాయం జరగకుంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని అన్నారు. వచ్చే అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థలం చూపి భూమి పూజ జరిగేటట్టు చూడాలని బీజేపీ విన్నవించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పులగం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# వేంసూరు మండలానికి ఆర్ ఐ 2 గా ఆర్ల జార్జ్



వేంసూరు,ఏప్రియల్11 (వుదయం ప్రతినిధి) ఖమ్మం జిల్లా వేంసూరు మండల రెవిన్యూ గిరిధావర్ (2) (ఆర్ ఐ) గా ఆర్ల జార్జి శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు.
ఖమ్మం జిల్లా కారేపల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో గిరిధావర్(2) గా పని చేసి వేంసూరు కు బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా ఆర్ ఐ మాట్లాడుతూ మండలంలోని కల్లూరుగూడెం,గూడూరు, అడసర్లపాడు,రామన్నపాలెం, కుంచపర్తి,కేజి మల్లెల,చౌడవరం,పల్లెవాడ,ఎర్రగుంటపాడు,మొద్దులు గూడెం,శంభునిగూడెం,జయలక్ష్మిపురం,చిన్నమల్లెల,నాయకులగూడెం గ్రామాలు తమ పరిధిలోకి వస్తాయని అట్టి గ్రామాల ప్రజలు తమ రెవిన్యూ సంబంధిత సమస్యలపై నేరుగా కార్యాలయ పని వేళలలో సంప్రదించాలని సూచించారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

- మహాత్మా జ్యోతి రావు పులే చిత్ర పటానికి పూలమాలలు వేసిన ఎం.ఎల్.ఏ. నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి



హనుమకొండ, ఏప్రిల్ 11(వుదయం జిల్లా ప్రతినిధి) : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతి రావు పులే చిత్ర పటానికి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఎం.ఎల్.ఏ. నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాటల్డుతూ ఎందఱో మహనీయుల పోరాటాల ఫలితంగానే అన్ని హక్కులు సాధించుకోగాలిగామని ఆ మహనీయుల్లో జ్యోతి రావు పులే ఆదర్శం. సమాజంలో అణగారికి వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త,మానవతావాది, మహాత్మా జ్యోతిరావు పూలే. పూలే ఆశయాలు, కార్యాచరణ నేటికీ స్ఫూర్తి దాయకమని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వేముల శ్రీనివాస్, కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ నాగరాజు, జిల్లా లీగల్ సెల్ చైర్మన్ తోట వెంకట రాజ్ కుమార్, జిల్లా ఐ ఎన్ టి యు సి చైర్మన్ వెంకట్, అంబేద్కర్ రాజు, బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మా రెడ్డి, వీసం సురేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్, పల్లె రాహుల్ రెడ్డి, ఇప్ప శ్రీకాంత్, బండారి జనార్ధన్ గౌడ్, రాజమల్లా రెడ్డి. మహమ్మద్ జాఫర్, మాడిశెట్టి సతీష్, వల్లపు రమేష్, రహీమున్నిస్సా బేగం, తాళ్ళపల్లి మేరీ, తక్కలపల్లి మనోహర్, పి. ఆంజనేయులు, గాండ్ల స్రవంతి, మహమ్మద్ ఖుర్షీద్, మండల సమ్మయ్య, లహరి, మల్లం కుమర్, ఆజాద్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.